క్లుప్తంగా

ఘనంగా మత్స్యదినోత్సవం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రం లోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మత్స్యదినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ చేపల్లో పుష్కలంగా పోషకవిలువలు ఉంటాయన్నారు. హృదయ సంబంధ వ్యాధులు తగ్గుతాయన్నారు. చేపల పెంపకంతో ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అధ్యాపకులు శివప్రసాద్, వెంకటరమణమూర్తి, నసీంభాను, శ్రీలత, ఆసియాబేగం, వర్ధిని పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మరక్షణ



మహబూబ్‌నగర్ క్రీడలు: ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మహాత్మాగాంధీ రోడ్డు ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం జగదీశ్వరాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కింగ్‌షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక కరాటే శిక్షణ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం శిక్షణ కార్యక్రమంలో జీహెచ్‌ఎం పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఎస్ఎన్.ఖాద్రీ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

మద్దూరులోని ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ఆయాగ్రామాల్లో మంత్రి మహేందర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేసి మాట్లాడారు.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి ఐదేళ్ల కాలంలో అన్నితాండాలకు రోడ్లు, సీసీరోడ్లు, ఇతర అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

● మరికల్, నర్వ మండలాల్లోని ఆయా గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రచారం చేసి మాట్లాడారు.. ప్రభుత్వం అమలు చేసిన ప్రజాసంక్షేమ పథకాలను చూసైన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

● నర్వమండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం మంగళవారం ముమ్మరంగా కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ఓటువేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో పీసీసీ ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, చెన్నయ్యసాగర్ పాల్గొన్నారు.

● నారాయణపేట మండలంలోని బైరంకొండలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డి ప్రచారం చేశారు. గ్రామానికి రాగానే యువత పెద్దఎత్తున ఎదురెళ్లి జేసీబీతో గజమాలతో స్వాగతంపలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

23న కేటీఆర్ రోడ్‌షోకు తరలిరండి

ఈ నెల 23న మక్తల్‌లో నిర్వహించే రోడ్‌షోకు బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని నర్వ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

గుర్రాన్ని ఢీకొట్టిన లారీ

అడ్డాకుల: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం లారీ ఢీకొట్టడంతో గుర్రం తీవ్రంగా గాయపడింది. వివరాల్లోకి వెళ్తే.. కొన్నాళ్ల నుంచి ఓ గుర్రం అడ్డాకుల పరిసరాల్లో సంచరిస్తోంది. ఈక్రమంలో కర్నూల్ వైపు వెళ్లే రోడ్డును దాటుతున్న గుర్రాన్ని లారీ ఢీకొట్టడంతో అది తీవ్రంగా గాయపడింది. మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్‌ఖన్నకు సమాచారం ఇవ్వడంతో ఆయన వైద్య సిబ్బందిని పంపించారు. దానికి చికిత్స చేయించి యంత్రాల సాయంతో రోడ్డు నుంచి కొంత దూరం తీసుకెళ్లి చెట్టు కింద వదిలేశారు.

రోడ్డు భద్రత నిబంధనలు పట్టవా?

మాగనూర్: రోడ్డు నిబంధనలు తప్పనిసరి అంటూ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా కొందరు పట్టించుకోవడం లేదు. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ముఖ్యంగా పలు గ్రామాలకు బస్సుసౌకర్యం లేని కారణంగా ఆటోలు, జీపులో ఎక్కువమందిని తరలిస్తూ నిబంధనలు పట్టించుకోవడం లేదు. ఒక ఆటోలో నిబంధనల ప్రకారం ఆరు మంది ప్రయాణించాల్సి ఉంటుంది. కానీ ఒకే ఆటోలో 15నుంచి 20మందిని తరలిస్తున్నారు. దీంతో అనుకొని ప్రమాదం జరిగితే భారీప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



పేటలో ఓటర్లను అభ్యర్థిస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట/కోయిల్‌కొండ: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రతి గడప గడపకు కేసీఆర్ పథకం అందుతుందని.. ప్రజలంతా మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని.. రాబోయేది మళ్లీ కారు సర్కారేనంటూ బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నారాయణపేట నియోజకవర్గంలోని దామరగిద్ద మండలం అన్నసాగర్, మొగల్ మడ్కా, నారాయణపేట మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని.. ఈ ప్రాంతా అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దామరగిద్ద మండలంలోని కానుకుర్తిలో రిజార్వాయర్‌ను ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మొగల్ మడ్కాలో మినీబ్యాంకు ఏర్పాటుచేయాలని ప్రజలు ఇదివరకే తన దృష్టికి తీసుకొచ్చారని జనవరిలోపు సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని భరోసానిచ్చారు. దామరగిద్ద మండలంలో మరో మండలాన్ని ఏర్పాటుచేయించి ప్రజలకు మరింత పాలనను సౌలభ్యం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా వాటిని ప్రజలు తిరస్కరించాలన్నారు. తనను మరోసారి గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు.

కాంగ్రెస్ టూరిస్టులను తరిమికొడదాం

కాంగ్రెస్ పార్టీ తెలంగాణను అభివృద్ధి చేస్తామనడం అంటే మబ్బులను చూసి కడుగుల నీళ్లు పోసుకోవడమేనని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజలు డిసైడ్ అయ్యారని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో తన కుమార్తె నందినిరెడ్డితో పాటు స్వాతిరెడ్డి, కార్యకర్తలతో కలసి ప్రచారం చేపట్టారు. మా నాన్న చేసిన అభివృద్ధికి నారాయణపేట నిదర్శనమని ఎస్ఆర్‌రెడ్డి కుమార్తె నందిని రెడ్డి పేర్కొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరికలు..

నారాయణపేట మండలంలోని ఎక్లాస్‌పూర్‌కు చెందిన బీజేపీ మాజీ జెడ్పీటీసీ అరుణ, మాజీ ఎంపీటీసీ అశోక్ వారి అనుచరులతో మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చిన్నజట్రం గ్రామానికి చెందిన 30 మంది, జాజాపూర్, బొమ్మన్‌పాడు ఇతర పార్టీల కార్యకర్తలు, దామరగిద్దకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. కోయిల్‌కొండ మండలంలోని ఎల్లారెడ్డిపల్లికి చెందిన హన్మిరెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వెంట వింజామూర్ సర్పంచ్ నారాయణరెడ్డి, వశ్యనాయక్ తదితరులు ఉన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి

నర్వ: యువకులు క్రీడల్లో రాణించి.. క్రీడాకోటలోను ఉద్యోగాలు సాధించాలని పీసీసీ ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. పెద్దకడ్మూర్‌లో నిర్వహిస్తున్న ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొను క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం దాత బాయికాడి శివారెడ్డి అందించిన టీషర్టులను క్రీడాకారులకు అందించారు. రెండురోజుల పాటు నిర్వహించే ఈ పోటీలను నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జ్యోతి కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, విండో వైస్ చైర్మన్ లక్ష్మన్న, మాజీ సర్పంచ్ మమతారామన్‌గౌడ్, ఉప సర్పంచ్ గోవిందు, గ్రామస్తులు జగదీశ్వర్‌రెడ్డి, వడ్ల నారాయణ, శ్యాంసుందర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, శ్రీనువాసులు తదిరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం



మక్తల్‌లో అభివాదం చేస్తున్న వాకిటి శ్రీహరి

మక్తల్: రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, ప్రతి ఇంట్లో సౌభాగ్యం వెల్లివిరుస్తుందని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఊట్కూర్ మండలంలోని పులిమామిడి సర్పంచ్ చిన్న సూరయ్యగౌడ్, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి శ్రీహరి కాంగ్రెస్ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మక్తల్ పట్టణంలో వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, పెద్ద సూరయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్, సిదార్థరెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, రవికుమార్‌యాదవ్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్‌లోని ఓ పంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ నియోజకవర్గస్థాయి మైనార్టీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి మైనార్టీ నాయకులు కాంగ్రెస్ చేరారు. కార్యక్రమంలో ముస్తాక్‌మాలిక్, ఎండీ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.500లకే సిలిండర్

ఆత్మకూర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం, రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూర్‌లో రేచింతల సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఆరు గ్యారెంటీలను అమలు చెయ్యడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్‌గౌడ్, తులసీరాజ్, పరమేష్, నల్గొండ శ్రీను, రహ్మతుల్లా, విజయలక్ష్మి, గంగాధర్, వెంకటన్న, అజ్మత్, జుబేర్, రామకృష్ణ, ఈర్లదిన్నె శ్రీను తదితరులు ఉన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నారాయణపేట రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో చక్కటి ప్రతిభ చాటారని సీఎస్ఆర్ డీసీ ప్రిన్సిపాల్ రంగారెడ్డి, ఇన్‌చార్జి పీడీ నారాయణగౌడ్ తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు పాలమూర్ యూనివర్సిటీ నుంచి పాల్గొనేందుకు ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని చెప్పారు. చెస్ టీమ్‌లో బీఏ మూడవ సంవత్సరం విద్యార్థి జయప్రకాష్, 10కే రన్‌కు బీఏ సెకండ్ ఇయర్ విద్యార్థి ఎండీ హుస్సేన్‌లు ఉన్నారని పేర్కొన్నారు.

నేటి నుంచి హోం ఓటింగ్

నియోజకవర్గంలో 104మంది ఓటర్లు

జడ్చర్ల టౌన్: ఈనెల 30న జరగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు హోం ఓటింగ్ జరగనుంది. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని వారికి ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. దీంతో 80ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటివద్దే ఓటు వేసే వెసులుబాటు పొందారు. జడ్చర్ల అసెంబ్లీలో మొత్తం 104 మంది ఓటర్లకు హోమ్ ఓటింగ్ అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారు. ఇందుకోసం రెండు రూట్లు ఏర్పాటు చేసి మూడు బృందాలు నియమించినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు. మొదటి రోజు మిడ్జిల్, రాజాపూర్ మండలాల్లో, రెండో రోజు జడ్చర్ల, నవాబుపేట, మూడవరోజు ఊర్కొండ, బాలానగర్ మండలాల్లో ఓటింగ్ స్వీకరిస్తామన్నారు. ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు.

షరతులు అంగీకరించాలి

మరికల్: మండల కేంద్రంలో గత పదేళ్ల నుంచి పెండింగ్‌ల్లో న్యాయ పరమైన షరతులను ఎమ్మెల్యేకు పోటీ చేస్తున్న అభ్యర్థులు అంగీకరించాలని యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్ అన్నారు. మంగళవారం యువక మండలి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు, తదితర సమస్యలను పరిష్కారిస్తామని తీర్మానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రఘు, చెన్నయ్య, వెంకటేష్, రఫీ పాల్గొన్నారు.

నత్తనడకన పనులు

మరికల్: సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. మండలంలోని శివారులో రూ. 7.50 కోట్ల నిధులతో అన్నిహంగులతో నిర్మిస్తున్న భవన పనులు గత రెండు నెలల నుంచి నత్తనడకన సాగుతున్నాయి. బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నట్లు కాంట్రాక్టర్ తెలుపుతున్నాడు. ప్రస్తుతం ఎన్నికలకోడ్ అమల్లో ఉండటంతో ఇప్పట్లో పెండింగ్ బిల్లులు వచ్చేలా కన్పించడం లేదు. ఇలా అయితే మరోఆరు నెలలైనా నిర్మాణపనులు పూర్తయ్యేలా లేదు.

బీజేపీతోనే సంక్షేమం సాధ్యం



మాట్లాడుతున్న కోలార్ ఎంపీ మునిస్వామి , బీజేపీ అభ్యర్థి జలంధర్‌రెడ్డి, కొండయ్య తదితరులు

మక్తల్: బీజేపీతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ ఎంపీ మునిస్వామి అన్నారు. మంగళవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బుధవారం బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ మక్తల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, శ్రేణులు వేలాదిగా తరలిరావాలని కోరారు. బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందన్నారు. మక్తల్ బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, కర్నిస్వామి, ద్యావరింటి నర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లికార్జున్, సోమశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

మండలంలోని మల్లేపల్లిలో మంగళవారం సాయంత్రం బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు.

ఉచితంగా 4 సిలిండర్లు

ఆత్మకూర్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి ఉచితంగా నాలుగు సిలిండర్లు, అర్హులైన వారందరికీ ఇళ్లు కట్టిస్తామని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, కౌన్సిలర్లు మహేశ్వరి, నాగలక్ష్మి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో మక్తల్ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శివశంకర్, ఆనంద్, చిన్ననర్సింహ, విష్ణురెడ్డి, నాగేందర్‌రెడ్డి, కొండపురం రాము, కుర్ని ఉదయ్ తదితరులు ఉన్నారు.



మల్లెపల్లిల్లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి

అమరచింత: నియోజక వర్గ అభివృద్ధి కోసం బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వమని మక్తల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జలంధర్‌రెడ్డి సతీమణి పద్మజారెడ్డి కోరారు. మండలంలోని కొంకన్‌వానిపల్లిలో మంగళవారం బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యామ భాస్కర్, మేర్వరాజు, అశోక్, నారాయణ, వెంకటేశ్వర్లు, దుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి, నరాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

జలంధర్‌రెడ్డి సమక్షంలో మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామాలు చేసి బీజేపీలో చేరారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిబ్బంది

ఆత్మకూర్: మండల మహిళా సమాఖ్య, ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఖూలమల్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీసీ అన్వర్‌పాష ప్రారంభించారు. గ్రేడ్ 1 రకానికి మద్దతు ధర రూ.2,203, గ్రేడ్ 2 ధాన్యానికి రూ.2, 183 ధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు తమ పంటలను దళారులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా నేరుగా ఇక్కడ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు సులోచనమ్మ, గాయత్రి, కార్యాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చదువుతూనే సంపాదిద్దాం



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్

జడ్చర్ల టౌన్: చదువుతూనే సంపాదించి తల్లిదండ్రులకు అండగా నిలబడదామని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అప్పియా చిన్నమ్మ విద్యార్థులకు సూచించారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటీషియన్ సర్టిఫికెట్ కోర్సు మంగళవారంతో ముగిసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. సర్టిఫికెట్లను అందజేశారు. మొత్తం 60మంది కోర్సును పూర్తిచేసినట్లు వివరించారు. విభాగం కన్వీనర్ సుభాషిణి, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల పక్రియపై అవగాహన అవసరం



ఓటు వినియోగానికి క్యూలైన్‌లో నిల్చున్న విద్యార్థులు

చిన్నచింతకుంట: అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్నికల పక్రియపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌ల పనితీరుపై వివరించారు. ప్రక్రియపై అవగాహన అవసరమన్నారు. విద్యార్థులతో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. వందశాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చక్రవర్తి గౌడ్, రవిశంకర్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగేంద్రస్వామి హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ పద్మావతి, బాలయ్య, రమేష్‌చందు, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్, అధ్యాపకులు రాఘవేందర్ రెడ్డి, నిరంజన్‌గౌడ్, కథర్‌వలీ పాల్గొన్నారు.



ఓటింగ్ నిర్వహిస్తున్న విద్యార్థినులు

'భగీరథ' పైపులైన్ లీకేజీ రెండు నెలలుగా వృథా అవుతున్న నీరు



వృథాగా పారుతున్న తాగునీరు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 46వ వార్డు పరిధిలోని గంజి నాగయ్య కాలనీ వీధి నం.1 వద్ద రెండు నెలల నుంచి మిషన్ భగీరథ పథకం పైపులైన్ లీకేజీ అయి తాగునీరు వృథా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పథకం ద్వారా తాగునీరు వదిలినప్పుడు న్యూగంజ్–పోచమ్మ గుడి సమీపం (ఫ్లై ఓవర్ బ్రిడ్జి చివరన) లోని సీసీరోడ్డు మధ్యలో నుంచి ఏరులై పారుతోందని వాపోతున్నారు. వెంటనే ఈ లీకేజీని సరిచేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ పృథ్వీని వివరణ కోరగా త్వరలోనే అక్కడికి సిబ్బందిని పంపించి బాగు చేయిస్తామన్నారు.

ముగిసిన కొల్లంపల్లి దర్గా ఉర్సు



సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కొల్లంపల్లి హజ్రత్ సయ్యద్ షా అమ్మద్ ఖతల్ హుస్సేని అష్రఫి ఉర్సుషరీఫ్ మహోత్సవం ఘనంగా ముగిసింది. మంగళవారం అసర్ నమాజు అనంతరం దర్గాలో ధ్వజారోహణం నిర్వహించి ప్రార్థనలు చేపట్టారు. అనంతరం ఖతాలియా ఖాన్లా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఉల్ హుస్సేని జ్జదా, నాషిన్‌గోగి షరీఫ్, సూఫీ సజ్జదా నషిప్, మౌలానా, మూషిజామియా, నిజామియా, దస్తగిర్, ఆరీఫ్, యూసఫ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు